క్లుప్తంగా

అయ్యప్ప గ్రామోత్సవం



గ్రామోత్సవంలో పాల్గొన్న మాలధారులు

కాశినాయన : మండలంలోని వరికుంట్ల గ్రామంలో బుధవారం అయ్యప్పస్వామి గ్రామోత్సవం ఘనంగా నిర్వహించారు. దాదాపు 300 మంది అయ్యప్ప భక్తులు గ్రామోత్సవంలో పాల్గొన్నారు. కన్యస్వాములు కలశాలు ఎత్తుకుని గ్రామోత్సవంలో పాల్గొన్నారు. డప్పు వాయిద్యాలు, భజన భక్తులను ఆకట్టుకున్నాయి. అనంతరం అయ్యప్పస్వామికి అభిషేకం నిర్వహించి పడిపూజ జరిపారు. వచ్చిన భక్తులకు, అయ్యప్పస్వాములకు అన్నదానం ఏర్పాటు చేశారు.

గణపతి హోమం

పోరుమామిళ్ల : ప్రజల సుఖసంతోషాల కోసం గణపతి హోమం ప్రారంభించామని రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవిప్రకాష్‌రెడ్డి తెలిపారు. రెడ్డినగర్‌లో నిర్మించిన నూతన దేవస్థానంలో బుధవారం దియ్యాల శ్రీనివాసులు, మంజుల దంపతులు హోమ కార్యక్రమాన్ని నిర్వహించారు. 110 బుధవారాలు జరిగే ఈ హోమంలో ఇప్పటికే 44 మంది పేర్లు నమోదు చేసుకున్నారని ఇంకా 66 మందికి అవకాశం ఉందన్నారు. రూ. 2000 చెల్లిస్తే సంవత్సరం మొత్తం ప్రతి బుధవారం గోత్రనామాదులతో గణపతి హోమం చేస్తారన్నారు.

ఎస్‌ఎఫ్‌ఐ సభ్యత్వ నమోదు

పోరుమామిళ్ల : పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో బుధవారం ఎస్‌ఎఫ్‌ఐ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆ సంస్థ జిల్లా సహాయ కార్యదర్శి వీరపోగు రవి మాట్లాడుతూ విద్యారంగ సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాడుతున్న ఎస్‌ఎఫ్‌ఐలో విద్యార్థులు చేరాలని పిలుపిచ్చారు.

ట్రాఫిక్ నిబంధనలలు పాటించాలి

ప్రొద్దుటూరు : ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు జరగవని ట్రాఫిక్ సీఐ యుగంధర్ తెలిపారు. స్థానిక వైఎంఆర్ కాలనీలోని శ్రీచైతన్య పాఠశాలలో స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాంలో భాగంగా సేఫ్ ఆన్ రోడ్డు అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ విద్యార్థులకు ట్రాఫిక్ నియమాలు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రహమతుల్లా, ఏజీఎం నాగిరెడ్డి, డీన్ పవన్ కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నూతన నియామకం

పోరుమామిళ్ల : ఏపీటీఎఫ్ పోరుమామిళ్ల ప్రాంతీయ కార్యాలయంలో బుధవారం రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్యాంసుందర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా వెంకటరామిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా యాసిన్, ఆర్థిక కార్యదర్శిగా శేషారెడ్డి, గౌరవ అధ్యక్షుడిగా సుబ్బారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా సీతారామిరెడ్డి, ప్రసాద్, తిరుపతిరెడ్డి, ఆదిశేషారెడ్డి, కార్యదర్శులుగా బాలయ్య, రోశయ్య, ఉమ, జిల్లా కౌన్సిల్ సభ్యులుగా గోపాలరెడ్డి, నరసింహారెడ్డి, వెంకటసుబ్బన్న ఎన్నికయ్యారు.

ఉపాధ్యాయురాలికి ప్రశంసాపత్రం



ప్రశంసాపత్రం అందుకుంటున్న వీణామాధురి

కలసపాడు : మండలంలోని పెండ్లిమర్రి వద్ద ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో పనిచేస్తున్న ఎకనామిక్ పీజీటీ ఉపాధ్యాయురాలు జె.వీణామాధురి ప్రశంసాపత్రం అందుకున్నారు. అనంతపురం జిల్లాలో ఉపాధ్యాయుల శిక్షణలో ఎకనామిక్స్‌లో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో కడప జిల్లా కీర్తిని చాటినందుకు ఏపీ విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ మధుసూదన్‌రావు చేతులమీదుగా ఆమె ఈ ప్రశంసాపత్రంను పొందారు.

29న వేలం పాట

రాజుపాళెం : మండలంలోని వెల్లాల గ్రామంలోని శ్రీచెన్నకేశవ, సంజీవరాయ, భీమలింగేశ్వరసామి దేవస్థానాలకు సంబంధించి కొబ్బరి చిప్పలు పోగు చేసుకునేందుకు వేలం పాట నిర్వహించనున్నట్లు ఆలయ ఈఓ బీవీ నరసయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 29న అధికారుల సమక్షంలో టెంకాయలు అంగడి పెట్టుకునేందుకు 11 గంటలకు, కొబ్బరి చొప్పలు పోగు చేసుకునేందుకు 11.30 గంటలకు బహిరంగ వేలం పాట నిర్వహిస్తున్నామన్నారు. టెంకాయల అంగడి పెట్టుకునుటకు వేలం పాటలో పాల్గొనేందుకు ప్రతి పాటదారుడు రూ.50వేలు డిపాజిట్ చెల్లించాలని, కొబ్బరి చిప్పలు పోగుచేసుకునేందుకు రూ.10వేలు డిపాజిట్ చెల్లించాలని వివరించారు. హెచ్చు పాటదారులకు అంగళ్లు పెట్టుకునేందుకు ఏడాది పాటు సమయం ఉంటుందని తెలిపారు. అలాగే వెల్లాల స్వాములకు వచ్చిన పెసరబేడలతో కూడిన బియ్యం, పంచలు, చీరెలు వేలం పాట ఉదయం 10.30 గంటలకు వేస్తున్నామని, అందులో పాల్గొనే పాటదారుడు రూ.1000 ధరావత్తు చెల్లించాలని సూచించారు.

ప్రజల మేలు కోరే నాయకుడిని ఆశీర్వదించండి

- చుట్టపు చూపు నాయకుడు కావాలా.. మీతోనే ఉండే నాయకుడు కావాలా?
- చంద్రబాబు చేసిన అవినీతే జైలుకు పంపింది
- అప్పనపల్లె పంచాయితీకే రూ. 34కోట్లు సీఎం జగన్ ఇచ్చారు
- ఎమ్మెల్యే రఘురామిరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రఘురామిరెడ్డి



వైఎస్సార్‌సీపీ జెండా ఆవిష్కరణలో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి



బద్వేలు అర్బన్: ర్యాలీ నిర్వహిస్తున్న ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి

ఖాజీపేట : ప్రజల మేలు కోరే నాయకుడు, సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరో మారు ఆశీర్వదించాలని ఎమ్మెల్యే రఘురామిరెడ్డి విజ్ఞప్తి చేశారు. బుధవారం మండలంలోని అప్పనపల్లె పంచాయితీలో వైఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మైదుకూరుకు చుట్టపు చూపుగా వచ్చి రాజకీయాలు చేసే నాయకుడు కావాలో లేక ప్రతి నిత్యం మీ సంక్షేమం కోసం పని చేసే నాయకుడు కావాలో ప్రజలు ఆలోచించాలన్నారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పాలనకు ఇప్పుడునన పాలనకు తేడాను ప్రజలు గమనించాలని కోరారు. ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిన వ్యక్తి చంద్రబాబు, ఇచ్చిన హామీలను నిరవేర్చి ప్రజల సంక్షేమం కోసం పాటు పడ్డ వ్యక్తి సీఎం జగన్ అన్నారు. ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు నేడు పార్టీలకు అతీతంగా అందుతున్నాయన్నారు. ఒక్క అప్పనపల్లె పంచాయితీకే ఇప్పటి వరకూ రూ. 34కోట్ల 38 లక్షలు సంక్షేమ ఫలాలు ప్రజలకు అందాయని అన్నారు. ఇది ఒక చరిత్ర అన్నారు. చేనేతల సంక్షేమం కోసం సీఎం జగన్ చేస్తున్న కృషి అభినందనీయం అన్నారు. కార్యక్రమంలో ఏపీఐఐసీ డైరెక్టర్ గంగాధర్‌రెడ్డి, ఎంపీపీ అబుకబర్ సిద్ధిక్, సర్పంచ్ పట్టుపోగుల లక్షుమయ్య , ఎంపీటీసీ బండి శ్రీనివాసులు, అగ్రహారం సోసైటీ అధ్యక్షుడు రాఘవరెడ్డి, మండల కన్వీనర్ మురళీమోహన్‌రెడ్డి, సచివాలయాల కన్వీనర్ గోపాల్‌రెడ్డి, అప్పనపల్లె మాజీ సర్పంచ్ పట్టుపోగుల పుల్లయ్య, సాంబయ్య, పూజల రమణ, పట్టుపోగుల శ్రీనివాసులు, మాజీ ఎంపీటీసీ గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధి కోసం మళ్లీ సీఎం జగనే కావాలి

మైదుకూరు : రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలంటే రాష్ట్రానికి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ సీఎంగా కావాలని నియోజకవర్గ సమన్వయకర్త శెట్టిపల్లె నాగిరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని తువ్వపల్లె సచివాలయం వద్ద ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన హామీలతోపాటు ఇవ్వని హామీలను కూడా అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నెరవేర్చారని అన్నారు. విద్య, వైద్యం , వ్యవసాయ రంగాలకు ప్రాధాన్యత ఇచ్చి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నారని కొనియాడారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఏవీ రమణారెడ్డి, ఈఓపీఆర్డీ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం సచివాలయ పరిధిలో తువ్వపల్లె కూడలి వద్ద వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పార్టీ పతాకాన్ని శెట్టిపల్లె నాగిరెడ్డి ఎగురవేశారు. కార్యక్రమంలో ఎంపీపీ థామస్, వైస్ ఎంపీపీ ఊటుకూరు రఘురామిరెడ్డి, వక్ఫ్‌బోర్డు జిల్లా చైర్మన్ మదీనా దస్తగిరి, సచివాలయ కన్వీనర్ బండి నాగేంద్ర ప్రసాద్, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు గల్లా నరసింహారెడ్డి, సీనియర్ నాయకుడు ఏవీ సుబ్బారెడ్డి, సుబ్బిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దిరసవంచలో 'వైఏపీ నీడ్స్ జగన్'

బ్రహ్మంగారిమఠం : మండల పరిధిలోని దిరసవంచ గ్రామంలో బుధవారం సాయంత్రం ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ వెంగమునిరెడ్డి, ఎంపీపీ వీరనారాయణరెడ్డి సచివాలయంలో సంక్షేమ పథకాల డిస్ ప్లే బోర్డును ప్రదర్శించారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన వైఎస్సార్‌సీపీ జెండాను ఆ పార్టీ నాయకులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రత్నకుమార్, సర్పంచ్ అమీర్ బాషా, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్ చేసిన మంచిని వివరించండి

చాపాడు : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు చేసిన మంచిని వివరించాలని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త శెట్టిపల్లె నాగిరెడ్డి అన్నారు. మండలంలోని పల్లవోలు గ్రామంలో బుధవారం సాయంత్రం ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సమావేశంలో నాగిరెడ్డి మాట్లాడుతూ.. చంద్రబాబు 600 అబద్ధపు హామీలతో అధికారంలో వచ్చి ప్రజలను నిలువునా మోసం చేశారన్నారు. సీఎం వైఎస్ జగన్ చెప్పిన హామీలతో పాటు చెప్పనివి కూడా అమలు చేశారన్నారు. అనంతరం గ్రామ సచివాలయంలో సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రభుత్వం చేసిన ఖర్చు చేసిన నిధుల వివరాలతో కూడిన డిస్ ప్లే బోర్డు ప్రదర్శించారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ లక్షుమయ్య, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రాజశేఖర్ రెడ్డి, ఎంపీడీఓ శ్రీధర్‌నాయుడు, పంచాయతీ కార్యదర్శి రాణి, సర్పంచ్ ప్రసాద్, వైఎస్సార్‌సీపీ నాయకులు రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమం కోసం ఎన్నో సంస్కరణలు

ప్రొద్దుటూరు : ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం ఎన్నో సంస్కరణలను తెచ్చిందని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని మూడో వార్డులో బుధవారం ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధి కోసం ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేసిందన్నారు. ప్రభుత్వ కార్యాలయాలతో సంబంధం లేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోనే డబ్బు జమ చేసే విధానాన్ని ఏర్పాటు చేశారన్నారు. నియోజకవర్గంలో సంక్షేమ పథకాలకు సంబంధించి రూ.1314 కోట్లు మంజూరైందన్నారు. మన బడి నాడు–నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చారన్నారు. ఇప్పటి వరకు ఏ ప్రభుత్వం ఇంత పారదర్శకంగా పరిపాలన చేయలేదన్నారు. గతంలో పాఠశాలల్లో మరుగుదొడ్లు నిర్మించాలన్నా నిధులు ఉండేవి కావని, నేడు విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ, ఐఎఫ్‌బీల ద్వారా విద్యా బోధన జరుగుతోందన్నారు. ప్రజల సౌకర్యం కోసం నూతన మార్కెట్, ఆర్టీసీ బస్టాండ్, వైఎస్సార్ ఇంజనీరింగ్ కాలేజి భవనాలు, పెన్నానదిపై బ్రిడ్జిని నిర్మిస్తున్నట్లు వివరించారు. సచివాలయం వద్ద సంక్షేమ పథకాల వివరాల బోర్డును ఆయన ఆవిష్కరించారు. అనంతరం సాయికుటీర్ రోడ్డులో వైఎస్సార్‌సీపీ జెండాను ఎమ్మెల్యే ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి, ఏపీపీఎస్‌సీ మెంబర్ నిమ్మకాయల సుధాకర్‌రెడ్డి, వార్డు ఇన్‌చార్జి కృష్ణార్జునరెడ్డి, వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షులు కామిశెట్టి బాబు, కోనేటి సునంద, మున్సిపల్ ఇంజనీర్ సాయికృష్ణ, సచివాలయ కన్వీనర్ బాషా, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధికి మళ్లీ జగనే రావాలి

బి.కోడూరు : రాష్ట్రం పారిశ్రామికంగాను, ఆర్థికంగాను అభివృద్ధి చెందాలంటే 2024లో తిరిగి మళ్లీ వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావాలని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని తుమ్మలపల్లె సచివాలయం పరిధిలో సర్పంచ్ రామసుబ్బారెడ్డి అధ్యక్షతన ఎంపీడీఓ భాస్కర్‌రావు ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమం నిర్వహించారు. సచివాలయం పరిధిలో ప్రజలకు చేకూరిన లబ్ధిని తెలిపే బోర్డును ఆవిష్కరించారు. అనంతరం వలంటీర్లకు జగనన్న కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ శేషారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు నారాయణ, సుబ్బారెడ్డి, పోలిరెడ్డి, బాలఓబయ్య, నారాయణరెడ్డి, రామిరెడ్డి, రామసుబ్బారెడ్డి పాల్గొన్నారు.

పోరుమామిళ్ల : రాష్ట్రాన్ని ఆరోగ్యాంధ్రప్రదేశ్‌గా చేస్తున్నందుకు, మెడికల్ కాలేజీలు ప్రారంభించి, సకల సదుపాయాలతో వైద్య విద్యపై ఆయన చూపిస్తున్న తపన కోసం ఆయనే మళ్లీ సీఎంగా కావాలని ఆప్కాస్ రాష్ట్ర డైరెక్టర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, జెడ్పీటీసీ ముత్యాల ప్రసాద్, వైస్ ఎంపీపీలు సీఎం బాషా, రాజశేఖర్‌లు పేర్కొన్నారు. బుధవారం కవలకుంట్లలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో జేసీఎస్ కన్వీనర్ రమణారెడ్డి, రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవిప్రకాష్‌రెడ్డి, సర్పంచ్ పీరయ్య, మాజీ సర్పంచ్ బూతప్ప, ఎంపీడీఓ వరప్రసాదరావు, యువనేత గిరిప్రణీత్‌రెడ్డి పాల్గొన్నారు.

కాశినాయన : ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డితోనే సంక్షేమ పాలన సాధ్యమని మండల ఉపాధ్యక్షులు వెంకటసుబ్బయ్యఆచారి అన్నారు. బుధవారం మండలంలోని కొండ్రాజుపల్లె గ్రామంలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమం నిర్వహించారు. సచివాలయంలో లబ్ధిదారులకు ప్రభుత్వం నుంచి అందిన వివరాల బోర్డును ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఈఓపీఆర్‌డీ ముజఫర్ రహీమ్, సర్పంచ్ శారదాదేవి పాల్గొన్నారు.

జగనన్న పాలనలో సంక్షేమ విప్లవం

బద్వేలు అర్బన్ : రాష్ట్రంలో జగనన్న పాలనలో సంక్షేమ పథకాల విప్లవం కొనసాగుతోందని ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని రాజుపాలెం పంచాయతీలో బుధవారం నిర్వహించిన ఎందుకు ఆంధ్రాకు జగనే కావాలి కార్యక్రమంలో ఎమ్మెల్సీ పాల్గొన్నారు. ఇందులో భాగంగా పథకాల లబ్ధిని తెలిపే బోర్డును ప్రదర్శించారు. అనంతరం వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వం స్కామ్‌లతో ప్రజలను మోసగిస్తే నేడు మన జగనన్న ప్రభుత్వంలో స్కీంలతో పేదల అభివృద్ధికి కృషి చేస్తున్నారని అన్నారు. ప్రజలు రాబోయే ఎన్నికల్లో జగనన్న ప్రభుత్వానికి అండగా నిలవాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ చిన్నపోలిరెడ్డి, వైస్ ఎంపీపీ బుట్టి నరసింహారెడ్డి, చిన్నసుబ్బారెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షులు మల్లేశ్వర్‌రెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు శేఖర్‌రెడ్డి, సర్పంచ్‌లు రమాదేవి, జయరామిరెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, రమణారెడ్డి, చిదానందం రెడ్డి, ఎంపీడీఓ నూర్జహాన్‌లు పాల్గొన్నారు.



వైఎస్సార్‌సీపీ జెండాను ఎగురవేస్తున్న శెట్టిపల్లె నాగిరెడ్డి

అట్లూరు : ఆంధ్రాకు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరలా ముఖ్యమంత్రిగా రావాల్సిన అవసరం ఎంతగానో ఉందని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ముడమాల ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని కమలకూరు సచివాలయ ఆవరణలో బుధవారం ఆంధ్రాకు జగనే ఎందుకు కావాలి కార్యక్రమం ఎంపీడీఓ సుజాతమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు మన్యం వెంకటరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ మన్యం మల్లికార్జునరెడ్డి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



కాశినాయన: సంక్షేమ బోర్డును ఆవిష్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు, అధికారులు



పోరుమామిళ్ల: కిట్స్ పంపిణీ చేస్తున్న నాయకులు



బి.కోడూరు: సంక్షేమ బోర్డును ఆవిష్కరిస్తున్న దృశ్యం

సంక్షేమ ఫలాలు ప్రతి గడపకూ

- ప్రజా ప్రభుత్వానికి ప్రజలు పట్టం కట్టాలి
- గడప గడపకూ మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే డాక్టర్ సుధ



సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సుధ

కలసపాడు : ప్రతి గడపకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ ఫలాలు అందుతున్నాయని ఎమ్మెల్యే డాక్టర్ సుధ అన్నారు. బుధవారం మండలంలోని రామాపురం, రెడ్డిపల్లె, గంగాయపల్లె గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ముందుగా వైఎస్సార్‌సీపీ నాయకులు ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికారు. ప్రతి ఒక్కరికి ఆప్యాయంగా పలుకరిస్తూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వివరిస్తూ సమస్యలను అడిగి తెలుసుకుంటూ ఎమ్మెల్యే ముందుకు సాగారు. ఆయా కుటుంబాలకు ప్రభుత్వం నుంచి అందిన సంక్షేమ పథకాల బుక్‌లెట్‌ను అందజేసి ఏ మేరకు లబ్ధి చేకూరిందో లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. రామాపురంలో తడుకువాగు లిఫ్ట్ ఇరిగేషన్ పనులు ఎప్పుడు ప్రారంభిస్తారని ఎమ్మెల్యేను అడుగగా డిసెంబర్ మొదటి వారంలో ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి చేతులమీదుగా భూమిపూజ చేసి ప్రారంభించి ఒక సంవత్సరం లోపల నీటిని అందిస్తామని రైతులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు అంకన గురివిరెడ్డి, సూదా రామకృష్ణారెడ్డి, సుదర్శన్, నారాయణయాదవ్, చిత్తా రాజశేఖర్‌రెడ్డి, పురుషోత్తంరెడ్డి, సురేష్, టి.బాలుడు, మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జగనన్నను మళ్లీ సీఎం చేసుకుందాం

రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని గెలిపించి మరోసారి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డిని సీఎం చేసుకుందామని ఎమ్మెల్యే డాక్టర్ సుధ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని ఎగువరామాపురం సచివాలయంలో ఆంధ్రాకు జగనే ఎందుకు కావాలి కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గత టీడీపీ పాలనకు, ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న సుపరిపాలనకు తేడాను ప్రజలు గమనించాలన్నారు. సంక్షేమాభివృద్ధి అందిస్తున్న వైఎస్సార్‌సీపీకి పట్టం కట్టాలని పిలుపునిచ్చారు.


ఘనంగా గణిత బ్రహ్మ లక్కోజు జయంతి



లక్కోజు విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పిస్తున్న దృశ్యం

ప్రొద్దుటూరు : మండలంలోని కల్లూరులోని జెడ్పీ హైస్కూల్‌లో బుధవారం గణిత బ్రహ్మ లక్కోజు సంజీవరాయశర్మ జయంతిని నిర్వహించారు. హెచ్‌ఎం సురేష్, మాజీ సర్పంచ్, జేసీఎస్ జిల్లా కోఆర్డినేటర్ వల్లూరు నాగేంద్రారెడ్డి, లక్కోజు సంజీవరాయశర్మ కుమారుడు లక్కోజు సుబ్బరాయుడు తదితరులు లక్కోజు విగ్రహానికి, చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. లక్కోజు సుబ్బరాయుడు మాట్లాడుతూ కల్లూరులో సంజీవరాయశర్మ విగ్రహాన్ని ప్రతిష్టించి ఆయన పేరు మీద ప్రతి ఏడాది కార్యక్రమాలను నిర్వహిస్తున్న నాగేంద్రారెడ్డికి, గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపారు. వల్లూరు నాగేంద్రారెడ్డి మాట్లాడుతూ లక్కోజు కల్లూరులో జన్మించడం మన అదృష్టమన్నారు. ఆయన జయంతి సందర్భంగా నిర్వహించిన గణిత పరీక్షలో ప్రతిభ చూపిన విద్యార్థులకు మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులు రూ.3వేలు, రూ.2వేలు, రూ.1000 పంపిణీ చేశారు. ఈ బహుమతుల మొత్తాన్ని లక్కోజు సుబ్బరాయుడు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ వెంకటసుబ్బయ్య, గణిత ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు అట్లా నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పండ్ల తోటల పరిశీలన



దానిమ్మ తోటను పరిశీలిస్తున్న ప్రసాదరెడ్డి

పోరుమామిళ్ల : మండలంలోని చెన్నారెడ్డిపేట రైతులు సాగు చేసిన దానిమ్మ తోటలను బుధవారం ఉద్యానవన, వ్యవసాయశాఖ రాష్ట్ర సలహాదారు సంబటూరు ప్రసాదరెడ్డి అధికారులతో కలసి పరిశీలించారు. చీడపీడల గురించి రైతులను అడిగారు. మందులు వాడినా తెగుళ్లు నివారణ కావడం లేదని రైతులు చెప్పగా, ప్రసాదరెడ్డి సైంటిస్టులకు ఫోన్ చేసి, చెన్నారెడ్డిపేట దానిమ్మ రైతుల సమస్య చెప్పి స్వయంగా వచ్చి పరిశీలించాలని చెప్పారు. కౌలు రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. రాయితీలు అందడం లేదని రైతులు చెప్పగా విచారిస్తానన్నారు. డ్రిప్ ఇరిగేషన్ వల్ల మంచి ప్రయోజనం ఉంటుందన్నారు. 90 శాతం రాయితీతో డ్రిప్ పరికరాలు ఇస్తారని ప్రసాదరెడ్డి రైతులకు చెప్పారు. రైతుల సమస్యలు తెలుసుకుంటూ ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఉద్యానాధికారి శ్రీనివాసులరెడ్డి, ఆర్బీకే సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీరాముని అక్షింతలు పంపిణీ

ప్రొద్దుటూరు కల్చరల్ : స్థానిక గీతాశ్రమంలో బుధవారం విశ్వ హిందూ పరిషత్ కార్యాలయంలో అయోధ్య నుంచి వచ్చిన శ్రీరాముల వారి అక్షింతలను ప్రజలకు పంపిణీ చేయడానికి వీహెచ్‌పీ కార్యకర్తలకు అందజేశారు.

ఈ సందర్భంగా వీహెచ్‌పీ రాష్ట్ర నాయకుడు వ్యాసరాజు, కడప జిల్లా విభాగ్ కార్యదర్శి మల్లికార్జునరావు, ప్రొద్దుటూరు జిల్లా అధ్యక్షుడు నాగార్జున మాట్లాడుతూ జనవరిలో అయోధ్యలో రామమందిరం ప్రారంభం కానుందని ఈ సందర్భంగా దేశ వ్యాప్తంగా హిందువులకు అక్షింతలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ప్రొద్దుటూరు పరిధిలో 2 లక్షల మందికి అక్షింతలు పంపిణీ చేయడానికి వంద మంది కార్యకర్తలకు అందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సోమా లక్ష్మీనరసయ్య, డాక్టర్ నాగదస్తగిరిరెడ్డి, వీహెచ్‌పీ నాయకులు పాల్గొన్నారు.

పాదయాత్రకు సంఘీభావం

ప్రొద్దుటూరు : సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావాలని ఎస్సీ కమిషన్ మాజీ సభ్యుడు కట్టెపోగు బసవరావు చేపట్టిన పాదయాత్రకు ఎంపీపీ సానబోయిన శేఖర్ యాదవ్ సంఘీభావం తెలిపారు. బుధవారం స్థానిక పాత బస్టాండ్ వద్ద ఎంపీపీతోపాటు వైఎస్సార్‌సీపీ ప్రొద్దుటూరు, రాజుపాళెం మండలాల అధ్యక్షులు మార్తల ఓబుళరెడ్డి, గుద్దేటి రాజారాంరెడ్డి, ఆర్‌పీసీఏ మెంబర్ కాకర్ల నాగేశ్వరరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమం కోసం కృషి చేసిన జగన్‌ను మరో మారు ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన అవసరం రాష్ట్ర ప్రజలపై ఉందన్నారు. ఈ సందర్భంగా బసవరావుకు శాలువా కప్పి, పూలమాలతో సత్కరించారు.

రాజకీయ దురంధరుడు 'ములాయం'

బద్వేలు అర్బన్ : దేశ రాజకీయాల్లో క్రియాశీల పాత్ర పోషించి ఓటమెరుగని నాయకుడిగా తనకంటూ ఓ అధ్యాయం లిఖించుకున్న రాజకీయ దురంధరుడు ములాయంసింగ్ యాదవ్ అని సమాజ్‌వాది పార్టీ జిల్లా అధ్యక్షుడు వెంకటసుబ్బరాయుడు, నియోజకవర్గ ఇన్‌చార్జి రమ్యశ్రీలు పేర్కొన్నారు. ఉత్తరప్రదేశ్ మాజీ సీఎం ములాయం 84వ జయంతి సందర్భంగా స్థానిక నిరాశ్రయుల వసతిగృహంలో వృద్ధులకు అన్నదానం చేశారు.

తాగునీటికి ప్రాధాన్యత

కలసపాడు : తాగునీటి అవసరాలకు వినియోగించుకోవాలని జిల్లా అధికారులు కోరినట్లు తెలుగు గంగ ఈఈ బాలాజీరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కడప జిల్లాకు శ్రీశైలం జలాశయం నుంచి కృష్ణా జలాలు అందుబాటులోకి రాలేదని, దీని కారణంగా రైతుల సాగుకు నీటిని ఇవ్వడం సాధ్యం కాదని ఆయన పేర్కొన్నారు. ఉన్న నీటిని కొంత మేరకు ఖరీఫ్‌లో పంటలకు, చెరువులకు నింపుటకు జూలై నుంచి నవంబర్ నెల వరకు విడుదల చేశామన్నారు. నీటిలభ్యత లేకపోవడం వలన ఎడమ ప్రధాన కాలువకు రబీ–2023 పంట కాలానికి నీటి విడుదల చేయడం సాధ్యపడదని ఆయన తెలియజేశారు.

ప్రతి నిర్మాణానికి అనుమతులు తప్పనిసరి



సచివాలయ సిబ్బందితో జిల్లా ప్లానింగ్ ఆఫీసర్ కృష్ణసింగ్

చాపాడు : గ్రామ పంచాయతీ పరిధిలో చేపట్టే ప్రతి నిర్మాణానికి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని జిల్లా ప్లానింగ్ ఆఫీసర్ కృష్ణసింగ్ పేర్కొన్నారు. మండల కేంద్రమైన చాపాడులోని గ్రామ సచివాలయంలో బుధవారం సచివాలయ సిబ్బందితో జిల్లా ప్లానింగ్ ఆఫీసర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పంచాయతీ పరిధిలో 300 చదరపు మీటర్ల వరకూ నిర్మించుకునే నిర్మాణాలకు గ్రామ పంచాయతీ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. అంతకు పైగా విస్తీర్ణంలో చేపట్టే నిర్మాణాలకు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ అనుమతి తీసుకోవాలన్నారు. చాపాడులో అనధికార లే అవుట్‌లు, నిర్మాణాలు అధికంగా చేపడుతున్నారని, వీటిపై ప్రభుత్వం నిబంధనల మేరకు చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో పంచామతీ కార్యదర్శులు ధనుంజయ్, జానకీరామ్ సిబ్బంది పాల్గొన్నారు.

రైతులను ఆదుకున్న మైలవరం నీళ్లు



వెంగళాయపల్లె వద్ద మైలవరం ఉప కాలువలో వస్తున్న నీరు

రాజుపాళెం : మండలంలోని టంగుటూరు బ్రాంచ్ కెనాల్‌కు మైలవరం నీరు రావడంతో రైతులంతా పంటలకు నీటి తడులను అందించుకుంటున్నారు. కాలువల్లో జమ్ము, మట్టి ఉండటంతో సకాలంలో రైతులకు నీరు అందలేదు. ఈ విషయాన్ని రైతులు, అధికారులు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే ఆ కాలువల్లో జమ్ము, పూడిక తీత పనులను ప్రారంభించాలని అధికారులకు సూచించారు. దీంతో నాలుగైదు ప్రొక్లైన్‌ల సహాయంతో ఐదారు రోజుల్లోనే పూడికను తొలగించి రైతులకు నీటిని అందించారు. కాలువలకు నీరు సమృద్ధిగా రావడంతో రైతులంతా ట్రాక్టర్లు, ఆయిల్ ఇంజన్ల సహాయంతో పత్తి, మినుము, జొన్న, పెసర తదితర పంటలకు నీటిని అందించుకుంటున్నారు. ఈ నీరే రాకపోతే తమ పంటలు ఎండిపోయేవని రైతులు అంటున్నారు. నీరు అందించిన ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

ప్రొద్దుటూరు టీడీపీ ఇన్‌చార్జి బెయిల్‌పై విడుదల

ప్రొద్దుటూరు క్రైం : ప్రొద్దుటూరు టీడీపీ ఇన్‌చార్జి ప్రవీణ్‌కుమార్‌రెడ్డికి కోర్టు బెయిల్ మంజూరు చేయడంతో బుధవారం కడప సెంట్రల్ జైలు నుంచి విడుదలయ్యారు. అక్టోబర్ 28న వైఎస్సార్‌సీపీ కార్యకర్త బెనర్జీని ప్రొద్దుటూరులోని గాంధీరోడ్డులో తెలుగుయువత పట్టణాధ్యక్షుడు భరత్‌కుమార్‌రెడ్డి కత్తితో నరికిన విషయం తెలిసిందే. ఈ సంఘటనకు సంబంధించి త్రీ టౌన్ పోలీసులు భరత్‌కుమార్ రెడ్డి, రామ్మోహన్‌రెడ్డిలతో పాటు టీడీపీ ఇన్‌చార్జి ప్రవీణ్‌కుమార్‌రెడ్డిపై హత్యాయత్నం, కుట్ర కేసు నమోదు చేశారు. ఈ క్రమంలో ప్రవీణ్‌కుమార్‌రెడ్డిని ఈ నెల 13న పోలీసులు అరెస్ట్ చేసి కడప సెంట్రల్ జైలుకు తరలించారు. బెయిల్ రావడంతో కడప నుంచి రాత్రి ఆయన ప్రొద్దుటూరుకు చేరుకున్నారు.

పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

ఖాజీపేట : తీవ్ర వర్షాభావం కారణంగా నీరులేక పత్తి, మినుము, మొక్కజొన్న పంటలు ఎండిపోతున్నాయి. పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని అగ్రహారం సొసైటీ అధ్యక్షుడు రాఘవరెడ్డి, మండల కన్వీనర్ మురళీమోహన్‌రెడ్డి, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యుడు అచ్చుకట్ల కరీముల్లా అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఖాజీపేట మండలంలో సాగులో ఉన్న పత్తి, మినుము, మొక్కజొన్న పంటలను పరిశీలించారు. దెబ్బతిన్న పంటల రైతులతో మాట్లాడారు. పంట సాగుకు అయిన ఖర్చు ప్రస్తుతం రైతులు పడుతున్న ఇబ్బందులు వారి ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వర్ష పాతం లేక పంటలు పూర్తిగా ఎండిపోతున్నాయన్నారు. విషయాన్ని ఎమ్మెల్యే రఘురామిరెడ్డి దృష్టికి, అలాగే వ్యవసాయ శాఖ జేడీ దృష్టికి తీసుకువెళతామన్నారు.

ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తే చర్యలు

బద్వేలు అర్బన్ : పట్టణంలో ఎక్కడ పడితే అక్కడ తోపుడు బండ్లు, ద్విచక్ర వాహనాలు నిలిపి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని అర్బన్ సీఐ పి.యుగంధర్ పేర్కొన్నారు. బుధవారం పట్టణంలో ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించి వ్యాపారస్తులకు ట్రాఫిక్ నిబంధనలు, చోరీల నియంత్రణపై అవగాహన కల్పించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తే కేసులు నమోదు చేస్తామని సీఐ హెచ్చరించారు.